






# బంకుల వద్ద భారీ క్యూలు






## పెట్రోల్ కోసం వాహనదారుల ఆరాటం

**మంచిర్యాల, 25 మార్చి (ప్రజాజ్యోతి):**

పెట్రోల్, డీజిల్ కొరత లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అలాగే ఆయిల్ కంపెనీలు స్పష్టంగా చెబుతున్నప్పటికీ వాహనదారుల్లో భయం మాత్రం తగ్గడం లేదు. ఈ భయానికి ప్రతీకగా జిల్లాలోని పెట్రోల్ బంకుల వద్ద బుధవారం భారీగా వాహనాల క్యూలు కనిపించాయి. మంచిర్యాల జిల్లా కేంద్రంతో పాటు గుడిపేట, నస్పూర్, శ్రీరాంపూర్, మందమర్రి, తదితర ప్రాంతాల్లో ఉన్న పెట్రోల్ బంకుల వద్ద కార్లు, ద్విచక్ర వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి. ఉదయం నుంచే బంకుల వద్ద వాహనదారులు క్యూలో నిలబడి ఇంధనం నింపించుకోవడానికి ప్రయత్నించారు. కొన్ని చోట్ల పెట్రోల్ తాత్కాలికంగా అందుబాటులో లేదని బోర్డులు పెట్టడం కూడా గమనార్హం. సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న వదంతులు ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయి. దేశంలో లేదా అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఇంధనం కొరత ఏర్పడుతుందనే అపోహలు ప్రజల్లో భయాందోళనలకు దారితీస్తున్నాయి. దాంతో చాలామంది అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ నిల్వ చేసుకోవడానికి బంకులవైపు పరుగులు తీస్తున్నారు. పెట్రోల్ బంక్ యజమానులు, సిబ్బంది "ఇంధన కొరత లేదు, సరఫరా నిరంతరంగా కొనసాగుతోంది" అని చెప్పినా, వాహనదారులు నమ్మకపోవడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. "ముందస్తుగా జాగ్రత్తగా ఫుల్ ట్యాంక్ నింపించుకుంటున్నాం" అని కొందరు వాహనదారులు తెలిపారు. మరికొందరు "యుద్ధ పరిస్థితులు ఉన్నప్పుడు తర్వాత ఇంధనం దొరకకపోతే ఎలా?" అని సందేహాలు వ్యక్తం చేశారు.అయితే సంబంధిత అధికారులు స్పష్టం చేస్తూ జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని తెలిపారు. అయినా కూడా వాన దారుల భయం పోవడం లేదు. సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, ప్రజలు వదంతులను నమ్మవద్దని సూచించారు. అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవడం అనవసర రద్దీకి కారణమవుతుందని, ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తుందన్నారు. అలాగే సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ధృవీకరించిన సమాచారం మాత్రమే నమ్మాలని, అపోహలకు లోనవకుండా సాధారణంగా ఇంధనం వినియోగించాలని విజ్ఞప్తి చేశారు.

# మాలి నేతల మైత్రి మిలన్ యాత్ర విజయవంతం

**అఖిల భారతీయ మాలి మ హా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 25, (ప్రజా జ్యోతి) :** అఖిల భారతీయ మాజీ మ హా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పేట్కులే నేతృ త్వంలోని తొమ్మిది మంది మాలి సంఘ క్రియాశీల కార్య కర్తల బృందం ఉత్తర మధ్య భారత మైత్రి మిలన్ యాత్ర విజయవంతమైందని మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షు డు సుకుమార్ పెట్కులే తెలి పారు. మార్చి 18న ఆదిలాబా ద్ నుండి బయ లుదేరిన బృం దం 24న జిల్లా కేంద్రానికి చేరు కుందని నాగపూర్, ఉజ్జయిని, కేదారేశ్వర్, అగ్ర, మధుర, ఢి ల్లీ, అయోధ్య, ప్రయాగ రాజ్ లను దర్శించుకుని అక్కడ ఉ న్న స్థానిక మాలి నేతలను కలి సి అక్కడి పరిస్థితులను తెలు సుకొని తెలంగాణ మాలీల స్థి తిగతులను వారికి వివరించి మాలీల ఎస్టి హోదా విషయం లో కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లు పాస్ అవ్వడానికి తమ వంతు సహకారాన్ని అం దించాలని కోరినట్లు తెలిపా రు. స్నేహ మిలన్ యాత్ర సం దర్భంగా నాగపూర్ లో కృష్ణా జీ మహాడోలే ఉజ్జయినిలో ప్ర సాద్ యాదవ్, సురేష్, మోహ న్ పటేల్ లు తెలంగాణ బృం దానికి ఘన స్వాగతం పలుక గా ఆగ్రాలో రామ్ నారాయణ కుష్వా దగ్గరుండి అన్ని ఏర్పా ట్లు చూసుకోగా, ఢిల్లీలో మాలి రామ్ నారాయణ్, మహావీర్ సైని, శ్రీపాల్ సైని లు అన్ని ఏ ర్పాట్లు చేయగా అయోధ్యలో అనురాగ్ షైనీ, దీపక్ లు సహా య సహకారాలు అందించి తమ యాత్రకు అన్ని విధాలు గా సహకరించారని వారంద రికీ కృతజ్ఞతలు తెలిపారు.

# గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- ఆర్థిక నేరాలు, దొంగతనాలు జరగకుండా పటిష్టమైన గస్తీ నిర్వహించాలి
- అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి
- ప్రతి వార్డు లో సీసీటీవీ కెమె రా లో ఏర్పాటు చేసుకునే వి ధంగా ప్రోత్సహించాలి
- రికార్డుల నిర్వాహణ ఎప్పటి కప్పుడు జరగాలని సూచన
- నమోదైన కేసుల పై పూర్తి స్థా యిలో సమీక్ష
- టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిశీ లన: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

11



# బహిరంగంగా పెట్రోల్ అమ్మిన వ్యక్తి పై కేసు నమోదు

- 30 లీటర్ల పెట్రోలు స్వాధీనం
- బహిరంగంగా పెట్రోల్ అమ్మ డం ప్రజల ప్రాణానికి హానిక రం
- నిబంధనలకు విరుద్ధంగా డ బ్బాలో పెట్రోల్ అమ్మిన బంక్ యజమానిపై ఆదిలాబాద్ వ న్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు
- ప్రజలు పెట్రోల్ లేదంటూ పు కార్లను నమ్మవద్దు
- పెట్రోల్ లేదని దుష్ప్రచారం చేసిన వారిపై చర్యలు తప్ప వు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 25, (ప్రజా జ్యోతి):** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, ఆ దిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టే షన్ పరిధిలో ఓల్డ్ బస్టాండ్ లో ఖాన్ బేకరీ లో నిబంధన లకు విరుద్ధంగా బహిరంగంగా పెట్రోల్ విక్రయం చేస్తున్న ఫైజ ల్ పై కేసు నమోదు చేశారు. అతని వద్ద నుండి 30 లీటర్ల పెట్రోల్‌ను, అధిక ధరలకు విక్ర యించేందుకు సిద్ధంగా ఉన్న టువంటి డబ్బాలను, స్వాధీ నం చేసుకొని చట్టపరమైన చ ర్యలు ప్రారంభించినట్లు ఎస్పీ తెలిపారు. ప్రాథమిక దర్యా ప్తులో, అధిక ధరలకు డబ్బా ల్లో పెట్రోల్ విక్రయిస్తూ ప్రజల ను మోసం చేయడమే కాకుం డా, భద్రతా నిబంధనలు పా టించకుండా అగ్ని ప్రమాదాల కు కారణమయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ చ ర్యలు ప్రజల ప్రాణాలకు,ఆస్తు లకు తీవ్రమైన ముప్పుగా మా రే అవకాశమున్నందున, సం బంధిత వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ని బంధనలను అతిక్రమించి ఇ లాంటి వ్యక్తులకు పెట్రోల్ సర ఫరా చేసిన బంక్ యజమాని పై కూడా కేసు నమోదు చేసిన ట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమ కార్యకలా పా లకు పాల్పడిన వారిపై కఠినం గా వ్యవహరిస్తామని హెచ్చ రించారు. ప్రజలు “పెట్రోల్ కొరత” పేరుతో వ్యాప్తి చెందు తున్న పుకార్లను నమ్మవద్దని ఎస్పీ సూచించారు. అవసరా నికి మించి పెట్రోల్ నిల్వ చేసు కోవడం ప్రమాదకరమని, ఇ లాంటి చర్యలు అగ్ని ప్రమాదా లకు దారితీసే అవకాశం ఉంద ని తెలిపారు. పెట్రోల్ సరఫరా లో ఎటువంటి అంతరాయం లేదని, అందుబాటులో తగి నంత నిల్వలు ఉన్నాయని స్పష్టం చేశారు. సందేహాస్ప దంగా ఎక్కడైనా బహిరంగం గా పెట్రోల్ విక్రయం జరుగుతు న్నట్లు గమనించిన వెంటనే స మీప పోలీస్ స్టేషన్‌కు సమా చారం ఇవ్వాలని ప్రజలకు వి జ్ఞప్తి చేశారు. ప్రజలు “పెట్రోల్ లేదంటూ“ దుష్ప్రచారం చేసే వారి మాటలకు నమ్మవద్దని, అలా చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ వన్ టౌన్ సిఐ బి. సునీల్ కు మార్ పాల్గొన్నారు.

# జాతీయ ప్రకృతి విపత్తు వల్ల నష్టపోయిన పంటకి ఎకరానికి 25 వేల నష్టపరిహారం చెల్లించాలి

**రైతు స్వరాజ్య వేది క జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న**

**బజార్ హత్నూర్, మార్చి 25, (ప్రజా జ్యోతి):** జాతీయ ప్రకృతి విపత్తు వల్ల నష్టపోయిన పంటకి ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని రై తు స్వరాజ్య వేదిక జిల్లాఅధ్య క్షుడు సంగెపు బొర్రన్న డిమాం డ్ చేశారు. బజార్ హత్నూర్ మండలంలోని కొళ్హారి గ్రామ పరిధిలో అకాల వర్షాలు, ఈ దురు గాలుల ద్వారా మొక్క జొన్న, జొన్న పంట తమ పం టలు గాలికి కింద పడి పోయి న రైతులతో కలిసి వారి తో మాట్లాడుతూ పంట నష్టపో యిన రైతులకి ఒక ఎకరా కి 25 వేల రూపాయల పరి హా రం అందించాలని రైతు స్వరా జ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్నతో పాటు రవి తో కలిసి పంట పొలాలను ప రిశీలించడం జరిగింది. కొళారి గ్రామ పరిధిలోనే దాదాపుగా మొక్క జొన్న, జొన్న పంట 45 ఎకరాలకు పైగా పంట నష్టపో యిందని బొర్రన్న ఒక ప్రకటన లో తెలియజేశారు. నష్టపో యిన రైతులను పలకరించి ధైర్యంగా ఉండాలని ప్రభు త్వం వెంటనే స్పందించి వ్యవ సాయ శాఖ అధికారులచే అం చనా వేసి నష్టపోయిన జొన్న, మొక్క జొన్న పంటలకు ఒక ఎకరాకి రూ. 25 వేల రూపా యల నష్టపరిహారం చెల్లించా లని ఆయన డిమాండ్ చేశా రు. నష్టపోయిన ప్రతీ గుంట భూమిని రికార్డు చేసి నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసే విదంగా, ప్రతీ ఒక్క రైతుకు న్యాయం జరిగేలా అధికారు లు పని చేయాలని ఆయన అన్నారు. ఇందులో రైతులు జీ. రవి, నర్సయ్య, శ్రీ నివాస్, చిన్నయ్య, సురేష్, తదితరు లు పాల్గొన్నారు.



# రాజధాని సికింద్రాబాద్ నుండి రాత్రికి ఖానాపూర్ కు బస్ సౌకర్యం

**నిర్మల్ డి ఎం పండరి వెల్లడి**



**పజాజ్యోతి :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రాంత ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి నిర్మల్ ఆర్టిసి బస్సు డిపో నుండి ప్రతిరోజు రాత్రి హైదరాబాదులోని జూబ్లీ బస్ స్టేషన్ సికింద్రాబాద్ నుండి నిర్మల్ ఖానాపూర్ మీదుగా బస్సు నడుపుతున్నట్లు డి యం పండరీ ఒక ప్రకటనలో తెలిపారు ఖానాపూర్-కడం ప్రజలకు జే. బి.ఎస్. ( సికింద్రాబాద్) నుండి నిర్మల్, ఖానాపూర్ మీదుగా రాత్రి 22:20,10 గంటల 20 నిమిషాలకి కి సూపర్ లగ్జరి బస్సు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ కే పండరి తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ నుండి ఖానాపూర్, కడం కు ప్రయాణికుల రద్దీ పెరగడం వలన ప్రయాణికుల కోరిక మేరకు ఈ బస్సు నడుపుతున్నట్లు తెలిపారు. ఖానాపూర్,కడం పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగపరచు కోవాలనికోరారు

# గిరిజన రైతులకు ఉచిత కూర గాయల విత్తనాలు



**సిరికొండ, మార్చి 25 (ప్రజా జ్యోతి):** సిరికొండ మండలంలోని నా రా యణపూర్ గ్రామ పంచా యతీ లో ఆర్ పి జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం సేం ద్రియ వ్యవసాయం చేస్తున్న రై తులకు తెలంగాణ ఉద్యాన వన శాఖ వారి సహకారంతో 200 మంది గిరిజన రైతులకు 5 రకాల కూరగాయల విత్తనా ల బ్యాగులు పంపిణీ చేశారు. రైతులు వారి ఇంటి దగ్గర, పం ట పొలాల్లో కూరగాయలు సా గు చేసుకొని ఆరోగ్యంగా ఉం డాలని సూచించారు. ఈ కా ర్యక్రమంలో హార్టికల్చర్ శాఖ అధికారి శేఖర్, ఆర్ పి జి ఫౌం డేషన్ తెలంగాణ ప్రోగ్రాం ఆ ఫిసర్ గంతుల రవి కుమార్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వి మల, కార్యకర్తలు జంగుబా బు, గణపతి, నరేందర్, లచ్చు అలాగే ఆయిల్ ఫామ్ మేనేజ ర్ రవీందర్ పాల్గొన్నారు.

## గురుకుల ఫలితాల్లో మెరిసిన విద్యార్థిని - అవనిక



**ఇచ్చోడ మార్చి 25, (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని అడేగా మ(కే) గ్రామానికి చెందిన బరు కుంట సుభాష్ - కవిత దంప తుల కుమార్తె బర్కుంట అవ నిక ఇటీవల విడుదలైన గురు కుల ఎంట్రన్స్ ఫలితాల్లో అ ద్భుత ప్రతిభ కనబరిచింది. అవనిక సాధించిన ఈ విజ యం పట్ల ఇచ్చోడ లోని కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సి పాల్ నల్లధర్మన్న, ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయు లు, అడేగామ(కే) గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల యజ మాన్యం, గ్రామ ప్రముఖులు అవనికను ప్రత్యేకంగా అభి నందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టుదలతో చది వితే ఉన్నత శిఖరాలను అధి రోహించవచ్చని ఈ సందర్భం గా వారు పేర్కొన్నారు. తన వి జయంలో సహకరించిన తల్లి దండ్రులకు,ఉపాధ్యాయులకు బర్కుంట అవనిక కృతజ్ఞత లు తెలిపారు.

## శ్రీరామనవమి సీతారాముల కళ్యాణానికి ముస్తాబైన ఆలయాలు

**ఖానాపూర్ మార్చ్ 25 (ప్రజా జ్యోతి ):** కలియుగ ఆరాధ్య దైవం హైందవ సాంప్రదాయంలో అత్యంత ప్రీతి పాత్రమైన శ్రీ రామచంద్రుడి రామనవమి సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే నవరాత్రుల్లో భాగంగా సీతారాముల కళ్యాణం ఉత్సవానికి ఆలయాలు ముస్తాబవుతున్నాయి ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్ పట్టణంలో పురాతనమైన శ్రీ సీతారామచంద్ర ఆంజనేయ ఆలయంలో అత్యంత వైభవంగా కళ్యాణోత్సవం జరగడం ఆనవాయితీ అలాగే మండలంలోని మస్కాపూర్ గ్రామంలో గల రామాలయంలోనూ కడెం మండల కేంద్రంలోని రామచంద్రాలయంలో ఉట్నూర్ మండలంలోని రామాలయం లోను కళ్యాణోత్సవాలు జరగనున్నాయి ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ లో గల ఆలయంలో బుధవారం స్వామివారి కళ్యాణోత్సవ సందర్భంగా అంకురార్పణ క్షేత్రపాలక సుదర్శన హోమం కుంకుమార్చనలు అనంతరం 27 శుక్రవారం సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిమ్మగడ్డ శివప్రసాద్ పంతులు రామోజుల రామకృష్ణ శర్మ విష్ణుభట్ల రాఘవ శర్మ రాజశేఖర్ శర్మల ఆధ్వర్యంలో కళ్యాణం జరుగుతుంది ఆలయ కమిటీ వేలాదిగా విచ్చేసిన భక్త జనానికి మహా అన్నదాన ప్రసాదాన్ని తీర్థ ప్రసాదాలతో పాటు అందజేస్తారు కళ్యాణ అనంతరం ముత్యాల తలంబ్రాలను భక్తులకు బహుకరిస్తారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు

అల్లాడి వెంకటేశ్వర్లు ఆయిందల జనార్దన్ పాదం రాకేష్ డాక్టర్ రాము సింగ్ ప్రవీణ్ దబ్బా శ్రీనివాస్ ముల్తాని సాయన్న నాయని సంతోష్ లాండేరి జనార్ధన్ ఘంటసాల గంగాధర్ చంద్రహాస్ షికారి లోకేష్ ఆలయ ధర్మకర్తలు సంతోష్,సతీష్ రావు దేశ్పాండేలతో పాటు శ్రీరామ్ నగర్ 4వార్డ్ కౌన్సిలర్ గుమ్ముల ఆనంద్ అశోక్ కుమార్ పర్యవేక్షణలో భక్తుల సౌకర్యాలను సమీక్షిస్తారు

## శ్రీరామనవమి పర్వదినం కళ్యాణం శోభయాత్ర



**ఖానాపూర్ మార్చి 25 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో జరిగే శ్రీరామనవమి నవరాత్రి ఉత్సవాలతో పాటు కళ్యాణం,శోభయాత్ర సందర్భంగా పటిష్ట ఏర్పాట్ల పట్ల జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఎఎస్పి సాయి కిరణ్ తో పాటు ఆయా పోలీస్ అధికారులతో సమీక్ష సందర్భంగా జూమ్ సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు సలహాలు ఆదేశాలను జారీ చేశారు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా శ్రీరామ నవమి రోజు నిర్వహించబడే శోభాయాత్రల బందోబస్తు ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు. శ్రీరామ నవమి పురస్కరించుకుని జిల్లాలో జరిగే శోభాయాత్రలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఆదేశించారు. సున్నిత ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు ముఖ్యంగా సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక పహారా ఏర్పాటు చేయడం తో పాటు సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించా లన్నారు ట్రాఫిక్ నియంత్రణను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా, శోభాయాత్రల రూట్ మ్యాప్స్‌ను ముందుగానే ఖరారు చేసి, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ, రూట్ మార్చ్‌లు నిర్వహించడం ద్వారా భద్రతను మరింత బలోపేతం చేయాలని అధికారులకు ఆదేశించారు. సమావేశంలో ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు, నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్లు, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.లు పలువురు పాల్గొన్నారు

## చలివేంద్రం ప్రారంభం

**లక్ష్మణ చాంద, మార్చి 25 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో గల బస్టాండ్ సమీపంలో ప్రయాణికుల సౌకర్యార్థం కోసం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని బుధవారం రోజున గ్రామ సర్పంచ్ ఒస కవిత రాజు, ఉప సర్పంచ్ లక్కల వర్ష రవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు అప్క వనజ సంతోష్, గుడ్ల సంధ్య రంజిత్, రాజేశ్వర్, అక్బర్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## అంగన్వాడి ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ సక్రమంగా విధులు నిర్వహించాలి

**ఖానాపూర్ మార్చి 25 (ప్రజా జ్యోతి ) :** సమగ్ర శిశు సంక్షేమ శాఖ ఖానాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి ఉపాధ్యాయుల సమావేశం బుధవారం సిడిపిఓ శ్రీలత ఆధ్వర్యంలో జరిగింది ఐదు మండలాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్న సమావేశంలో శ్రీలత సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు సక్రమంగా విధులు నిర్వహించాలని సమయపాలన పాటిస్తూ చేస్తున్న డ్యూటీని అప్ లో నమోదు చేయాలని ఆదేశించారు మేను ప్రకారం భోజనం పిల్లలకు పెట్టాలని అలాగే గర్భిణీ బాలింతల పట్ల శ్రద్ధ వహించి వాళ్ళ ఆరోగ్యాల పట్ల జాగ్రత్త వహించాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీలతోపాటు సూపర్వైజర్లు రాధాశ్యామల రజిని షహనాజ్ ప్రేమలత సువర్ణ తదితరులు పాల్గొన్నారు

## గురుకుల ఫలితాల్లో శ్రీ సేవ స్కూల్ విజయకేతనం

**నేరడిగొండ మార్చి 25 (ప్రజాజ్యోతి):** మండలంలోని స్థానిక శ్రీ సేవ పబ్లిక్ స్కూల్ పాఠశాలలో చదువుతున్న 4వ తరగతి విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగ్ దాస్ తెలిపారు. ఇటీవల విడుదలైన గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, సృజన్, ఇషిక, సుహాసిని గురుకుల సీట్లు సాధించినట్లు పేర్కొన్నారు. మిగతా ఇద్దరు విద్యార్థులు కూడా రెండవ దశలో సీట్లు సాధించే అవకాశముందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు సీట్లు సాధించేలా కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల కరెస్పాండెంట్ అభినందించారు. గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులు సృజన్, ఇషిక, సుహాసినిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం అభినందించి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంద్రవెల్లి ఏకలవ్య మోడల్ పాఠశాలను ఆకస్మికంగా తని ఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఇంద్రవెల్లి, మార్చి 25, (ప్రజా జ్యోతి):** విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నా రు. ఇంద్రవెల్లి మండలంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియ ల్ పాఠశాలను ఆయన బుధ వారం ఆకస్మికంగా తనిఖీ చే శారు. ఈ సందర్భంగా పాఠశా లలోని వసతులు, విద్యార్థుల హాజరు పట్టిక, భోజన మెనూ ఆయన పరిశీలించి అధికారు లకు, సిబ్బందికి పలు సూచన లు చేశారు. అనంతరం వసతి గృహంలో పలువురు విద్యార్థు లతో ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న భోజన నాణ్యతను, వసతి గృ హంలోని సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఇంగ్లీష్ భా షా, సబ్జెక్టుపై నైపుణ్యం పెం చుకోవాలని సూచించి, వారిని పలు ప్రశ్నలు అడిగి సమాధా నాలను రాబట్టారు. మెనూ ప్ర కారం పౌష్టికాహారం అందించా లని, పారిశుధ్యం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ప డకూడదని సంబంధిత అధికా రులను ఆదేశించారు. చదువు తో పాటు క్రీడల్లోనూ విద్యార్థు లు రాణించేలా ప్రోత్సహించా లని సూచించారు. పాఠశాల ఆవరణ లోని వాకింగ్ మర మ్మతులు చేపట్టి త్వరలో అం దు బాటులోకి తీసుకొస్తామ న్నారు. అంతకుముందు పాఠ శాలలోని వంట గది, సరుకు నిల్వల గది, భోజన శాల, వ సతి గృహాలను పరిశీలించా రు. పాఠశాలలో అవసరమైన స్పోర్ట్స్ షూస్, గ్రిజర్స్, ఇతర సౌకర్యాలు, వసతులకు సం బంధించిన ప్రతిపాదనలు సి ద్ధం చేసి సమర్పించాలని ప్రి న్సిపాల్ ను ఆదేశించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ ప్రవీ ణ్, వైస్ ప్రిన్సిపాల్ రేఖ రాణి, డిఈఓ శివ ప్రసాద్, పిఈటి సరి త, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు.



# మస్కాపూర్ ఆలయంలో రామనవమి ఉత్సవాలు

**ఖానాపూర్ మార్చ్ 25 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు తెల్పింది పరాభవ నామ సంవత్సర చైత్ర శుద్ధ సప్తమి సందర్భంగా మార్చి 27న కళ్యాణం నిర్వహించబడనున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా మార్చి 25న పుణ్యాహవచనము, రక్షాబంధనము, అంకురారోపణము, కులదేవతా స్థాపనము, ద్వాదశ కలశ స్థాపనము, అభిషేకాలు, యాగశాల ప్రవేశము, దిక్దేవతా స్థాపనము, బ్రహ్మకలశ స్థాపనము, అగ్ని ప్రతిష్ట హవనము వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. సాయంత్రం సాంస్కృతిక భజన కార్యక్రమాలు ఉంటాయి. మార్చి 26న ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు, హవనాలు, సామూహిక కుంకుమార్చనలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేస్తారు. ముఖ్యంగా మార్చి 27న స్థాపిత దేవత ఆరాధనలు, హోమాలు, ఆలయ బలిహరణము, పూర్ణాహుతి, ఎదురుకోళ్ళు నిర్వహించిన అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా



జరుగుతుంది. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని సాయంత్రం రథప్రాణ ప్రతిష్ట, రథబలి, స్వామివారి రథారోహణం అనంతరం గ్రామ ప్రదక్షిణగా రథయాత్ర నిర్వహించ బడుతుంది. తరువాత ఆలయ ప్రవేశం, మహదాశీర్వచనం, పండితుల సన్మానం జరుగుతాయి. ఈ కార్యక్రమాలను చక్రపాణి వాసుదేవాచార్యులు,చక్రపాణి నరసింహమూర్తి, నిమ్మగడ్డ సందీప్ శర్మ, నిమ్మగడ్డ శరత్ చంద్ర సరస్వతి ఆనంద్ శర్మ, సరస్వతి అభిషేక్ శర్మ అర్చకులుగా నిర్వహించనున్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**ఉట్నూర్, మార్చి 25, (ప్రజా జ్యోతి):** పేదలకు మెరుగైన వైద్యం అం దించడ మే ప్రభుత్వ లక్ష్యమ ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అ న్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవా రం ఉట్నూర్ మండలం దంత న్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో ఏర్పాటు చేసిన స్పెష లిస్ట్ మెడికల్ క్యాంపు ను ఆ యన సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, రిమ్స్ నుండి వచ్చిన ఆ ర్థోపెడిక్, పీడియాట్రిక్స్, జనర ల్ మెడిసిన్, గైనకాలజీ, ఆప్తా ల్మాలజీ వంటి ఆరు రకాల స్పె షలిస్ట్ సేవలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని కోరా రు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడ మే ప్రభుత్వ లక్ష్యమని తెలి పారు. ముఖ్యంగా ఈ ప్రాంతం లో కిడ్నీ సంబంధిత వ్యాధు లు, రక్తహీనత సమస్యలు ఎ క్కువగా కనిపిస్తున్నాయని, వీ టి నివారణకు ప్రజలు పరిశు భ్రమైన నీటిని తీసుకోవాలని సూచించారు. ఆర్.ఎం.పిల వ ద్దకు వెళ్లి అనవసరంగా యాం టీబయోటిక్స్, పెయిన్ కిల్లర్స్ వాడడం వల్ల కిడ్నీలు దెబ్బతి నే ప్రమాదం ఉందని, కేవలం ప్రభుత్వ ఆసుపత్రుల్లోని అర్హు లైన వైద్యుల సలహా మేరకే మందులు వాడాలని వివరిం చారు. రక్తహీనత సమస్య ఉ న్నవారు ఐరన్, ఫోలిక్ యాసి డ్, విటమిన్ టాబ్లెట్లను క్రమం తప్పకుండా వాడాలని, పౌష్టి కాహారం తీసుకోవాలని సూ చించారు. అంతకుముందు ఆ సుపత్రిలో వివిధ



విభాగాల్లో అందిస్తున్న వైద్య సేవలను ప రిశీలించి పలు సూచనలు చే శారు.అనంతరం దంతన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారుల నిర్మాణాల పురోగతిని పరిశీలించి, లబ్ధిదారుల తో మాట్లాడుతూ, పనుల్లో వేగం పెంచి వర్షాకాలానికి ముందే నిర్మాణాలు పూర్తి చేసేలా ఏ ర్పాట్లు చేసుకోవాలని సూచిం చారు. ఇసుక కొరత, బిల్లుల చెల్లింపులపై వివరాలను అడి గి తెలుసుకున్నారు. త్వరగా నిర్మాణాలు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకో వాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమం లో అదనపు వైద్యాధికారులు సాధన, మనోహర్, టిబి ప్రోగ్రా మ్ అధికారి సుమలత, తహ సిల్దార్ రఘునాథ్, ఎంపీడీవో రామ్ ప్రసాద్, సర్పంచ్ అంక వ్వ, ఉప సర్పంచ్ మోబిన్, వై ద్య సిబ్బంది, ఏఈ లు దివ్య, వంశీ, లబ్ధిదారులు, ఇతర అ ధికారులు పాల్గొన్నారు.

# ఆధునిక కూరగాయల సాగుపై ప్రత్యేక శిక్షణ

**నేరడిగొండ మార్చి 25( ప్రజా జ్యోతి ):** జిల్లాలోని ఉద్యాన రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా, కూరగాయల సాగులో ఆధునిక మెళకువలను నేర్పించేందుకు శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం నడుం బిగించింది. మార్కెట్లో నెలకొన్న కూరగాయల కొరతను అధిగమించి, రైతులకు లాభసాటి దిగుబడులు అందించే ఉద్దేశంతో ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నిపుణుల సమక్షంలో శిక్షణ ప్రముఖ అరటి కల్చర్ నిపుణులు మరియు ఉద్యాన విస్తరణ అధికారి సిహెచ్. భూమయ్య ఆధ్వర్యంలో ఈ శిక్షణ సాగనుంది. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, కొత్త రకాల కూరగాయల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన రైతులకు పూర్తి అవగాహన కల్పించనున్నారు.

**ప్రధాన అంశాలు:**

ఆధునిక పద్ధతులు: సంప్రదాయ సాగుకు భిన్నంగా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించే మెళకువలు.

కొత్త రకాలు: మార్కెట్లో డిమాండ్ ఉన్న కొత్త రకాల కూరగాయల విత్తనాలు మరియు వాటి సాగు విధానం.

ఆదాయ వృద్ధి: కూరగాయల సాగును లాభసాటి వ్యాపారంగా మార్చుకునే మార్గాలపై విశ్లేషణ. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారులు మరియు జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. ఇప్పటికే ఈ శిక్షణపై ఆసక్తి కనబరుస్తూ రైతులు విజయుడు, సంజీవ్, గోవింద్ తదితరులు తమ సంసిద్ధతను వ్యక్తపరిచారు. మరిన్ని వివరాలకు ఆసక్తిగల రైతులు ఈ నెంబర్ను సంప్రదించగలరు 9440203768





# సీఎం కప్ బంగారు పతక విజేతలకు సన్మానం

**ఉట్నూర్, మార్చి 25, (ప్రజా జ్యోతి):** ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలలో బంగారు పథకాలు సాధించిన గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల విద్యార్థులను ఉట్నూర్ కార్యా లయంలోని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ సన్మానించారు,ఖో ఖో లో విజే తలుగా నిలిచిన ఎం నిఖిల్ కుమార్, కే సురేందర్, ఎస్ శం కర్,ఏ మాధవ రావు, పి. హ నుమంత రావు, పి రంజిత్ ఎస్. జైతుల తో పాటు అథ్లెటి క్స్ లో రెండు పథకాలు గెలు పొందిన హెచ్ కె నగేష్ లను మెడల్స్ తో సత్కరించారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీ లలో గెలుపొందిన విధితోపా టు కోచ్ లను ఎస్ శివకృష్ణ కుమారులను సైతం అభినం దించారు. భవిష్యత్తు లో మ రింత రాణించాలని, అందుకు అవసరమైన ప్రోత్సాహాన్ని అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిడి జాదవ్ అంబాజీ, డీఈఓ జి చందన్, ఏ పీఓపివిటి జి ఆత్రం భాస్క ర్, ఏసిఎంఓలు ఏ జగన్, పి ఉద్ధవ్, లక్ష్మయ్య, జిల్లా గిరిజ న క్రీడల అధికారి పార్థసారథి జిసిడిఓ ఛాయా, జై హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంకోలి లో పశు వైద్య శిబిరం



**ఆదిలాబాద్ టౌన్, మార్చి 25 ( ప్రజా జ్యోతి ):** జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల లో అంకోలి గ్రామంలో బుధువారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా పశు వైద్య అధికారి రామారావు మరియు మండల పశువైద్య అధికారి సురేష్ , వారి సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామంలోని పశువులకు టీకా వేయడం జరిగింది. గ్రామంలోని రైతుల పొలాల్లో మట్టి నమూనా సేకరణ గురించి కూడా వివరించడం జరిగింది. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మహిళలకు జామ్ తయారీని కూడా చేయించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మడావీ కిషన్ , పశు వైద్య శాఖ అధికారులు, సిబ్బంది, ఉద్యాన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె. ప్రభావతి, అధ్యాపకులు, విద్యార్థులు,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రెగ్యులర్ ఈవోను నియమించాలని అదనపు కలెక్టర్ కు వినతిపత్రం.

**జన్నారం,మార్చ్ 25(ప్రజాజ్యోతి):** జన్నారం మండలంలోని పొనకల్ మేజర్ గ్రామపంచాయతీకి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని కోరుతూ పొనకల్ గ్రామపంచాయతీ 11 వ వార్డు సభ్యుడు ముదుగు ప్రవీణ్ బుధవారం రోజున మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్యకు వినతి పత్రం అందజేశారు.



# విద్యార్థుల మేధస్సును పెం పొందించేలా లిప్ ఫర్ వర్డ్

**ఉట్నూర్ సమగ్ర గిరిజనాభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్**

**ఉట్నూర్, మార్చి 25, (ప్రజా జ్యోతి):** విద్యార్థుల మేధస్సును పెం పొందించే విధంగా రాష్ట్రస్థా యి వర్డ్ ఫర్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించడం జరు గుతుందని ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. బుధవారం ఉట్నూ ర్ మండల కేంద్రంలో గల కొమురంభీం కాంప్లెక్స్ లో ఉ ట్నూర్ విభ సంస్థ ఆధ్వర్యం లో నిర్వహించిన పోటీలకు హాజరయ్యారు. ఈ సందర్భం గా ప్రాజెక్టు అధికారి మాట్లాడు తూ రాష్ట్రస్థాయి వర్డ్ పవర్ ఛాంపియన్ షిప్ పోటీలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లాలోని 133 ఆశ్రమ, వసతి గృహాలలో విద్య అభ్య సిస్తున్న 3, 4, 5 తరగతుల విద్యార్థులకు లిప్ ఫర్ వర్డ్ అనే ఇంగ్లీష్ లెటర్స్ కార్యక్రమం ని ర్వహించడం జరుగుతుందని, ప్రత్యేక కృత్యాల ద్వారావిద్యా బోధన నిర్వహిస్తున్నారని తెలి పారు. గిరిజన విద్యార్థులు ఆంగ్లంలో చదవడం, రాయ డం, పలకడం, వొకాబులరీ డెవలప్మెంట్, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాకు చెం దిన విద్యార్థులకు వివిధ దశ ల ద్వారా ఎంపిక చేస్తూ 18 మంది విద్యార్థులకు రాష్ట్రస్థా యి పోటీలు నిర్వహించడం జ రిగిందని, తరగతికి 6 మంది చొప్పున పోటీలలో పాల్గొన్నా రని తెలిపారు. ఆంగ్లభాష ప్రావీణ్యంపై పోటీలు నిర్వహించి అంతర్రాష్ట్ర స్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థులను ఎంపి క చేయడం జరిగిందని, వచ్చే నెల 22వ తేదీన ముంబై లో జరగనున్న అంతర్రాష్ట్ర పోటీలకు హాజరవుతారని తెలిపా రు. గిరిజన విద్యార్థులకు సరైన రీతిలో శిక్షణ ఇవ్వడం ద్వా రా వారిలోని ప్రతిభను వెలికి తీయడం జరుగుతుందని, ఉ పాధ్యాయులు బాధ్యతాయు తంగా బోధన చేయాలని తెలి పారు. అంతర్రాష్ట్ర పోటీలకు ఎంపికైన మాణిక్ పూర్ ఆశ్ర మ ఉన్నత పాఠశాలకు చెంది న ఎం. చాందిని, కేతిని ఆశ్ర మ ఉన్నత పాఠశాలకు చెంది న ఎన్.రికి, డోదర్న ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన బి. విజయ్ కుమార్ లకు లర్నింగ్ కిట్, జ్ఞాపికలు, ధ్రువపత్రాలు, సైకిళ్లను అందజేశారు. ఈ కా ర్యక్రమంలో డి. డి. జాదవ్ అంబాజీ, ఎ పి ఓ (పి వి టి జి) ఎ. భాస్కర్, ఏజెన్సీ డి ప్యూటీ ఈ ఓ గొడం చందన్, నాలుగు జిల్లాల ఏసిఎంఓలు, జి సి డి ఓ లు, క్రీడా అధి కారులు, ఏటి డిఓలు, వి ద్యార్థుల తల్లిదండ్రులు, విభ అసోసియేట్ డైరెక్టర్ వీరనారా యణ, విజయ్ కుమార్ తది తరులు పాల్గొన్నారు.





# క్రీడా పాఠశాలతో సత్ఫలితాలు

**ఉట్నూర్ సమగ్ర గిరిజనాభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్**

**ఉట్నూర్,మార్చి 25, (ప్రజా జ్యోతి):** ఉట్నూర్ పరిధిలో గిరిజన ఆ దర్శ క్రీడా పాఠశాల ఏర్పాటు తో ఫలితాలు సాధిస్తున్నామ ని ఉట్నూర్ సమగ్ర గిరిజనాభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నా రు. బుధవారం ఉట్నూర్ లోని కొమురం భీమ్ కాంప్లెక్స్ క్రీడా మైదానంలో నిర్వహించిన ఉ మ్మడి జిల్లా స్థాయి గిరిజన ఆ దర్శ క్రీడా పాఠశాలల ఎంపిక పోటీలను అధికారులతో కలి సి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ప్రాజెక్టు అధికారి మా ట్లాడుతూ క్రీడా పాఠశాల ద్వా రా ఎంతోమంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీ లలో పాల్గొని పథకాలు సాధించారని తెలిపారు. విద్యార్థులు అంది వచ్చిన అవకాశాలను, సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎ దగాలని, శిక్షకులతో సరైన క్రమశిక్షణతో మెలుగుతూ అ త్యుత్తమ మెలకువలు నేర్చు కోవాలని తెలిపారు. ఆటల లో గెలుపొందడమే కాకుండా విద్యలోనూ రాణించాలని, ఉ న్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించే దిశగా పట్టు దలతో కృషి చేయాలని తెలి పారు. గతంలో పిల్లల చదువు పైనే తల్లిదండ్రులు దృష్టి సారించేవారని, నేటి పోటీ ప్రపం చంలో వారి ఆలోచన దృక్ప థం మారిందని, క్రీడలు, ఇతర రంగాలలో ప్రోత్సహిస్తున్నార ని తెలిపారు. క్రీడలను సైతం ఒక రంగంగా స్వీకరించాలని, క్రీడారంగంలో ఉన్నత స్థానాని కి ఎదిగే విధంగా కృషి చేయా లని తెలిపారు. నిర్మల్, ఆదిలాబాద్, కుమ్రంభీమ్ ఆసిఫా బాద్, మంచిర్యాల జిల్లాలకు చెందిన బాల బాలికలకు బ్యా టరీ టెస్టులు నిర్వహించడం జరిగిందని, వీరిలో ప్రతిభ కన బరిచిన 20 మంది బాల బాలి కలను ఈ నెల 26వ తేదీన హైదరాబాద్ లో జరగనున్న రాష్ట్రస్థాయి వాటర్ స్పోర్ట్స్ అకాడమీ ప్రవేశ ఎంపిక పోటీ లకు పంపడం జరుగు తుంద ని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎ పి ఓ (పి వి టి జి) ఎ. భాస్కర్, ఏజెన్సీ డిప్యూటీ ఈ ఓ గొడం చందన్, జిల్లా గిరిజన క్రీడల అధికారి కె. పా ర్థసారథి, ఎ టి డి ఓ సదానం దం, ప్రధానోపాధ్యాయులు ఆర్. ఉత్తం, శ్రీనివాస్, రవీంద ర్, శిక్షకులు శివ, రాజ్ కుమా ర్, శేఖర్, సాహుల్, కార్తీ, మ ధుసూదన్, హాథిరాం తదితరు లు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి. అదనపు కలెక్టర్ చంద్రయ్య

**జన్నారం,మార్చ్25(ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. బుధవారం జన్నారం మండలంలోని పొనకల్, జన్నారం గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను, పారిశుధ్యం పనులను,పివిపి పార్క్ ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన తాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇందిరమ్మ ఇండ్లు పథకాల అమలు తీరును పరిశీలించి లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇండ్లు త్వరగా నిర్మించుకునేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే వేసవిలో మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సకాలంలో నీటిని అందించి మొక్కలను పరిరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నేరెళ్ల రామ్మోహన్ ,ఎంపీడీవో ఉమర్ షరీఫ్ ,ఎంపీఓ జలంధర్, హౌసింగ్ ఏఈ లాయకత్ అలీ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నందన వర్మ, పొనకల్,జన్నారం గ్రామాల సర్పంచ్లు జక్కు సుష్మ భూమేష్, అజ్మీర కళావతి నందు నాయక్, ఉపసర్పంచ్ అప్పాల జలపతి, పంచాయతీ కార్యదర్శి రాహుల్ గుప్త, బిల్ కలెక్టర్ అనీల్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలి, గ్యాస్ కొరత లేదు

**మండల ప్రత్యేక అధికారి జీవరత్నం**

**ఖానాపూర్ మార్చ్ 25( ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఎలాంటి సమస్యలు వాటిల్ల కుండ పనులు నిర్వర్తించాలని మండల ప్రత్యేక అధికారి జీవరత్నం అన్నారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు ఐకెపి సర్పంచ్లతో పాటు ఎంపీఓ రత్నాకర్ రావు అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి త్రాగునీటి సమస్య గ్రామాల్లో పారిశుభ్ర లోపం రోడ్లు డ్రైనేజీలతోపాటు గ్యాస్ కొరతపై వస్తున్న అపోహన్ని తీర్చాలని అన్నారు అంగన్వాడిలోనూ ప్రభుత్వ పాఠశాలల్లోనూ సమస్యలేమిటో ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఆదేశించారు



# విధుల్లో నిర్లక్ష్యం వహించిన అటవీ అధికారుల పై వేటు

**జన్నారం,మార్చ్25(ప్రజాజ్యోతి):** విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు అటవీ శాఖ అధికారులపై వేటిపడింది కవ్వాల్ టైగర్ రిజర్వ్ లోని జన్నారం డివిజన్ కు చెందిన ఇద్దరు అటవీ అధికారులను అటవీ శాఖ ఉన్నతాధికారులు బుధవారం సస్పెండ్ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించారనే ఆరోపణతో జన్నారం ఫారెస్ట్ డిప్యూటి రేంజ్ ఆఫీసర్ కుమారస్వామి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లవన్ కుమార్ లను సస్పెండ్ చేసినట్లు స్థానిక ఎఫ్డీఓ ఎం.రామ్మోహన్ తెలిపారు. డిప్యూటి రేంజ్ ఆఫీసర్ కుమారస్వామిని కాలేశ్వరం జోన్ పీసీసీఎఫ్ ప్రభాకర్ సస్పెండ్ చేయగా, బీట్ ఆఫీసర్ లవన్ కుమార్ ను మంచిర్యాల డీఎఫ్ఓ శివ్ ఆశీష్ సింగ్ సస్పెండ్ చేశారని ఎఫ్డీఓ రామ్మోహన్ తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహించారని అభియోగంతో ఇద్దరిని సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

# కుష్టు వ్యాధి నివారణ పైన కళాజాత కార్యక్రమం

**బెజ్జూర్ మార్చి 25(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో మరియు ఎలకపల్లి గ్రామంలో కుష్టి (లెప్రసీ) వ్యాధి పై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రత్యేక కళాజాత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లెప్రసీ సొసైటీ హైదరాబాద్ వారి సౌజన్యంతో, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఆసిఫాబాద్ లెప్రసీ సొసైటీ వారి సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జన్నె యుగేందర్ కళాబృందం సభ్యులు పాటలు, నాటకాలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా కుష్టి వ్యాధి లక్షణాలు, వ్యాప్తి, చికిత్స మరియు నివారణ మార్గాలపై గ్రామ ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ప్రజలు వ్యాధి పట్ల భయపడకుండా, ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ రాములు నాయక్, గ్రామ సర్పంచ్ దుర్గం సరోజన, కౌన్సిలర్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని కళాకారులను అభినందించారు. అలాగే కళాజాత టీం లీడర్ జన్నె యుగేందర్ నాయకత్వంలో కళాకారులు



పుల్ల ప్రతాప్, బత్తుల ఉపేందర్, కట్కూరి రాజు తమ ప్రతిభతో ప్రజలను ఆకట్టుకున్నారు. అదేవిధంగా ఉప సర్పంచ్ వార్డు సభ్యులు,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కుష్టి వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించు కోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# విదేశీ విద్య అధ్యయనంపై ఫిన్లాండ్ వెళుతున్న ఉపాధ్యాయునికి సన్మానం

**జన్నారం,మార్చ్25(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఉపాధ్యాయులను ఇంటర్నేషనల్ ఎక్స్పోజర్ విజిట్స్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం ఫర్ టీచర్స్ పేరిట విదేశీ విద్యా ప్రమాణాల అధ్యయనం చేయుటకు,అత్యుత్తమ విద్య బోధనను అధ్యయనం కోసం రాష్ట్రంలోని 28 మంది ఉపాధ్యాయులను ఫిన్లాండ్ దేశం పంపిస్తుంది.అందులో కిష్టాపూర్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ దాముక కమలాకర్ ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ గుండ రాజన్న అలాగే ఉపాధ్యాయ బృందం బుధవారం ఆయనను అభినందించారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న మాట్లాడుతూ ఏప్రిల్ 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఫిన్లాండ్ దేశంలో పర్యటించి అక్కడ అత్యుత్తమ విద్య బోధనలు పరిశీలించి విద్యా బోధన



మెళుకువలు తెలుసుకొని వాటిలో అత్యుత్తమైనటువంటి బోధన పద్ధతులను మన విద్యార్థులకు ఉపయోగపడే విధంగా చూడాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య, మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ వాసాల నరేష్, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్పర్సన్ శ్రీమతి మంగ అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ నిధుల కోతకు వ్యతిరేకంగా సిఐటియు ఆందోళన పిలుపు

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 25 ప్రజా జ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలం అచ్చెల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను సిఐటియు నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి వెలిశాల కృష్ణమాచారి మాట్లాడుతూ, పని ప్రదేశాల్లో కూలీలకు కనీస సౌకర్యాలు లేకపోవడం ఆందోళనకరమన్నారు. పని దినాలను 200కు పెంచాలని, రోజుకు రూ.800 కనీస వేతనం ఇవ్వాలని, పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే మంచినీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, టెంట్లు వంటి సదుపాయాలు కల్పించాలని కోరారు. కేంద్రం ఉపాధి హామీ నిధులను 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గించే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో జరిగే ఆందోళనల్లో కూలీలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.



## శ్రీరాంపూర్ సిహెచ్‌పి లో సింగరేణి ఉద్యోగులకు ప్రమోషన్ లెటర్ల పంపిణీ

**మంచిర్యాల, 25,మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని శ్రీరాంపూర్ సిహెచ్‌పి లో సింగరేణి ఉద్యోగులకు వివిధ రకాల ప్రమోషన్ లెటర్లను బుధవారం పంపిణీ చేశారు.



ప్రమోషన్ పొందిన వారిలో బొమ్మ రవీందర్ రెడ్డి, బి. మధు, నలివేణి వేణు, వడ్డేపల్లి నారాయణలకు కన్వేయర్ ఆపరేటర్లుగా (సి.ఓ.పీ) ప్రమోషన్ లెటర్లు అందజేశారు. అదేవిధంగా ఎండి రఫీ, బత్తుల శ్రీనివాస్‌లకు హెల్పర్‌గా ప్రమోషన్ లెటర్లు ఇవ్వగా, పల్లె శివకుమార్‌కు లారీ ముఖద్దముగా ప్రమోషన్ లెటర్ అందజేశారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం నాయకులు మాట్లాడుతూ, చాలా రోజులుగా శ్రీరాంపూర్ ఏరియాలో ప్రమోషన్లు వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కృషితో కార్పొరేట్ అధికారులతో చర్చించి, ఈ ప్రమోషన్లు ఇప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈ. సదయ్య, ఫోర్‌మన్ తిరుపతి రెడ్డి, లక్ష్మణ్, సతీష్‌తో పాటు సిహెచ్‌పి సిబ్బంది, ఇతర విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీ ( ఆర్ జి యు కె టి) లో డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పి.సాయి కిరణ్

**ఖానాపూర్ మార్చి 25( ప్రజా జ్యోతి ):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఇటీవల బాసర ట్రిపుల్ ఐటి లో సంభవించిన పరిమాణాన్ని సమీక్షించిన దృశ్య ఇప్పటి నుంచే పాలనాపరంగా కసరత్తును ప్రారంభించారు మేరకు తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆదేశాలతో నిర్మల్ జిల్లా ఎస్పీ కార్యాలయం మెమోరాండం మేరకు,



పి. సాయి కిరణ్, భైంసా ఎస్‌డిపిఓ ఇన్‌చార్జ్, బుధవారం నుంచి బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (=+ఖఖు)లో డీఎస్పీగా బాధ్యతలను అప్పగించారు యూనివర్సిటీ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, విద్యార్థులుసిబ్బందికి భద్రత కల్పించడంతోపాటు యూనివర్సిటీ పరిపాలనతో సమన్వయం చేసుకుంటూ విధులను సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా యూనివర్సిటీ యాజమాన్యం, విద్యార్థులు సిబ్బంది పోలీసులకు పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన సాయి కిరణ్ కోరారు

## జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు: ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 25 ప్రజా జ్యోతి :** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని జిల్లా ఎస్పీ నితికా పంత్ స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతుల వల్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, ఒకేసారి పెట్రోల్ బంకులకు వెళ్లి ఫుల్ ట్యాంక్ నింపుకోవడం అవసరం లేదని తెలిపారు. జిల్లాలోని అన్ని బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా నిరంతరంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని, వదంతులను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. అసత్య ప్రచారాలను వ్యాప్తి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతల కోసం పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని తెలిపారు.

## అదనపు ఆటో ట్రాలీల కోసం కలెక్టర్ కు వినతిపత్రం అందజేత.

**జన్నారం,మార్చ్25(ప్రజాజ్యోతి):** మండలంలోని పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ శానిటేషన్ కోసం అదనంగా రెండు ఆటో ట్రాలీలను కేటాయించాలని కోరుతూ పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్,పంచాయతీ కార్యదర్శి రాహుల్ గుప్త లు మంగళవారం సాయంత్రం ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఇచ్చిన లెటర్ మరియు వినతి పత్రాన్ని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు అందజేశారు.ఈ సందర్భంగా పొనకల్ వారు మాట్లాడుతూ పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ కావడంతో శానిటేషన్ కు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని కావున పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ కు అదనంగా రెండు ఆటో ట్రాలీ లను కేటాయించాలని కలెక్టర్ కి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.



# బొగ్గు పెన్షనర్లకు పెన్షన్ పెంపు కోసం జంతర్ మంతర్ వద్ద ధర్నా

**పార్లమెంట్ సభ్యుల మద్దతు కోరిన ఏఐసిపిఏ**

**మంచిర్యాల, 25 మార్చి (ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా బొగ్గు రంగానికి సేవలందించిన రిటైర్డ్ కార్మికులకు సరైన పెన్షన్ అందడం లేదని, వెంటనే పెన్షన్ పెంపు చేపట్టాలని ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ( ఏఐసిపిఏ ) కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు జంతర్ మంతర్ దగ్గర తాము నిర్వహించనున్న ధర్నాకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరుతూ వినతి పత్రాన్ని పంపారు. ఆ వివరాలను ఏఐసీపీఏ కన్వీనర్ పి.కె. సింగ్ రాథోర్ తెలిపారు. ప్రస్తుతం బొగ్గు పెన్షనర్లు నెలకు కేవలం వెయ్యి నుంచి 3 వేల వరకు మాత్రమే పెన్షన్ పొందుతున్నారని, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, వైద్య ఖర్చుల నేపథ్యంలో ఇది సరిపోవడం లేదని అన్నారు.దీని వల్ల వృద్ధాప్యంలో ఉన్న పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఇప్పటికే 2020లో కోల్ పెన్షన్ వ్యవస్థలో లోపాలను గుర్తించి సవరణలు సూచించినప్పటికీ, ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని అసోసియేషన్ విమర్శించింది. ఈ నేపథ్యంలో పెన్షన్ పెంపు కోసం ఈ నెల 30న న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఒకరోజు ధర్నా నిర్వహించనున్నట్లు ఏఐసిపిఏ




ప్రకటించింది. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యులు హాజరై మద్దతు తెలపాలని కోరింది. పెన్షన్ సమస్యను పార్లమెంట్‌లో ప్రస్తావించడం, పెన్షనర్లకు ఐక్యతగా నిలవడం, ధర్నా కార్యక్రమంలో పాల్గొని వారి గొంతును బలపరచాలని ఎంపీలను విజ్ఞప్తి చేసింది. దేశానికి ఎన్నో సంవత్సరాలు సేవలందించిన బొగ్గు కార్మికులకు గౌరవప్రదమైన జీవితం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, తక్షణమే పెన్షన్ పెంపుపై చర్యలు తీసుకోవాలని ఏఐసీపీఏ కన్వీనర్ పి.కె. సింగ్ రాథోర్ విజ్ఞప్తి చేశారు.

# నేలతల్లికి 'సహజ' సౌరభం

**దండేపల్లి, మార్చి 25(ప్రజాజ్యోతి ):** మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు రసాయనిక ఎరువులను వీడి, పర్యావరణహితమైన సహజ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ పిలుపునిచ్చారు. బుధవారం మంచిర్యాల డివిజన్ దండేపల్లి మండల కేంద్రంలో జాతీయ సహజ వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**పెట్టుబడి తక్కువ.. లాభం ఎక్కువ**

ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ సురేఖ సహజ వ్యవసాయం అనేది పశుపోషణతో ముడిపడి ఉన్న అద్భుతమైన సాగు విధానమని పేర్కొన్నారు. రైతులు తమ పొలాల్లోనే బీజామృతం, జీవామృతం, ఘన జీవామృతం, నీమాస్త్రం, దశపర్ణి కషాయం వంటి ఇన్‌పుట్‌లను స్వయంగా తయారు చేసుకోవడం ద్వారా పెట్టుబడి ఖర్చును గణనీయంగా తగ్గించుకోవచ్చని సూచించారు. బహుళ పంటల సాగు విధానం వల్ల రైతుకు ఆర్థిక భరోసా కలుగుతుందని వివరించారు.

**నేల ఆరోగ్యం - ప్రజల ఆరోగ్యం**

సహజ సాగు వల్ల భూమిలో సేంద్రీయ కార్బన్ శాతం పెరుగుతుందని, తద్వారా నేల తేమను పట్టి ఉంచే సామర్థ్యం మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు. సూక్ష్మజీవుల వృద్ధి చెంది జీవ వైవిధ్యం రక్షించబడుతుందని, విషరహిత ఆహారం పండించడం ద్వారా సమాజానికి ఆరోగ్యాన్ని అందించవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు మౌనిక, శ్రీకన్య, రాజ్ కుమార్, నరేష్ మండల పరిధిలోని అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రాబోయే ఆర్థిక సంవత్సరానికి ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలి

**మంచిర్యాల, 25, మార్చి (ప్రజా జ్యోతి):** రాబోయే ఆర్థిక సంవత్సరం 202627కు కావాల్సిన పనిముట్ల వివరాలతో ముందస్తు ప్రణాళికలు రూపొందించి అధికారులు సిద్ధంగా ఉండాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ సూచించారు. 202526 ఆర్థిక సంవత్సరం ముగింపు నేపథ్యంలో శ్రీరాంపూర్ ఏరియా వ్యాప్తంగా ఉన్న అన్ని భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో సాధించిన ఉత్పత్తి, ఓఎంఎస్ వివరాలతో పాటు రాబోయే ఆర్థిక సంవత్సరానికి అనుసరించాల్సిన కార్యాచరణపై బుధవారం సమీక్షా సమావేశంను నిర్వహించారు. జీఎం మునిగంటి శ్రీనివాస్ అధ్యక్షతన సింగరేణి గెస్ట్ హౌస్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఉత్పత్తి, నిర్దేశిత లక్ష్యాలు, ఉద్యోగుల సంఖ్య (మ్యాన్‌పవర్) ఆధారంగా సాధించిన ఓఎంఎస్ శాతాలను అధికారులు సమీక్షించారు. ఆయా గనుల లక్ష్యాలు ఎంతవరకు సాధించబడ్డాయన్న అంశంపై కూలంకషంగా చర్చించారు. ఐఈడీ విభాగం అందించిన వివరాల ఆధారంగా గనుల వారీగా పనితీరును జీఎం సమీక్షించారు.

ఈ సమావేశంలో ఎస్ఓటూ జీఎం ఎన్. సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ రమణారావు, ఏజీఎం (ఫైనాన్స్) సుమలత, డీజీఎం (ఐఈడీ) రాజన్న, ఐకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.వి.రెడ్డి, ఎస్ఆర్పీ ఓసీ పీఓ చిప్ప వెంకటేశ్వర్లు, ఆర్కే7 గ్రూప్ ఏజెంట్ కుర్మ రాజేందర్, ఆర్కే5 గ్రూప్ ఏజెంట్ ఎన్. శ్రీధర్, మేనేజర్ (క్వాలిటీ) వెంకటేశ్వర్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, గనుల మేనేజర్లు పాల్గొన్నారు.





# పెరిక సంఘం జిల్లా కార్యవర్గానికి సన్మానం

**జన్నారం,మార్చ్25(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా పెరిక సంఘం ఉపాధ్యక్షులుగా నియమితులైన మండలంలోని 9 గుడిసెల పల్లె గ్రామానికి చెందిన ముత్యం సతీష్ మరియు రేండ్ల గూడ గ్రామానికి చెందిన దాసరి తిరుపతి లను బుధవారం రోజున ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజాఫర్ అలీఖాన్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు భరత్ కుమార్, జన్నారం పెరిక సంఘం గౌరవ అధ్యక్షులు వెంబడి సత్తన్న, ప్రధాన కార్యదర్శి గూడా అశోక్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుదిరి వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముత్యం రాజన్న, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి గణేష్,పొనకల్ టౌన్ అధ్యక్షుడు దుమల్ల రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మామిడిపల్లి ఇందయ, కృష్ణారావు, సర్పంచ్ రాజ్ కుమార్ లు పాల్గొన్నారు

# బొగ్గు గనులు మా జీవితం సింగరేణి మా గౌరవం

**మంచిర్యాల, మార్చి 25 (ప్రజా జ్యోతి):** బొగ్గు గనులు మా జీవితమని, సింగరేణి మా గౌరవమని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య వాక్యానించారు. "ప్రజా జ్యోతి" తో మాట్లాడుతూ, సింగరేణి పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న "సేవ్ సింగరేణి జాతర" కార్యక్రమము దిగ్విజయంగా సింగరేణి ప్రాంతంలో కొనసాగుతున్నది. ఈ సందర్భంగా సింగరేణి పరిరక్షణ కోసం ఆయన వివరాలు వెల్లడించారు. సేవ్ సింగరేణి జాతర ఉత్సాహభరితంగా కొనసాగుతోందని, కార్మికుల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. సింగరేణి సమస్యల పరిష్కారంలో యాజమాన్యం, ప్రభుత్వం రెండూ విఫలమయ్యాయని విమర్శించారు. గత రెండేళ్లుగా సెక్షన్ కమిటీ నిర్ణయాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాన డిమాండ్లు ఇలా వెల్లడించారు: స్ట్రక్చర్ కమిటీ నిర్ణయాలను వెంటనే అమలు చేయాలని, మెడికల్ బోర్డు పాత విధానంలో కొనసాగించాలని, విజిలెన్స్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, సొంత ఇల్లు పథకాన్ని అమలు చేయాలని, తొలగించిన కార్మికులకు మరో అవకాశం కల్పించాలని, మెడికల్ ఫిట్ అయిన 300 మందికి పోస్టింగులు ఇవ్వాలని, క్లరికల్ పోస్టులను భర్తీ చేస్తూ పరీక్షలు నిర్వహించాలని, సింగరేణికి రావలసిన 51 వేల కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని, సింగరేణి కాపాడాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా సింగరేణి బలోపేతం కోసం ఇల్లందు, మణుగూరు, భూపాలపల్లి, తాడిచెర్ల, గోలేటి, మాదారం ప్రాంతాల్లో కొత్త గనులు ప్రారంభించి యువతకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వం, యాజమాన్యాన్ని కోరారు. సింగరేణి సంస్థ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని సీతారామయ్య స్పష్టం చేశారు.సింగరేణి పరిరక్షణ కోసం ఈ నెల 30న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున మహా ధర్నా, ముట్టడి, కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.



## కార్మికులకు సంబంధించిన మెడికల్ బోర్డు పైన విజిలెన్స్ కేసు, ఏసీబీ కేసులు పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం..



మంచిర్యాల, 25,మార్చి (ప్రజా జ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు సంబంధించిన మెడికల్ బోర్డు అంశంలో విజిలెన్స్, ఏసీబీ కేసులు నమోదు చేయడం పట్ల స్పందిస్తూ, ఓపెన్ కాస్ట్ గనుల్లో జరిగిన అవినీతి టెండర్లపై ఎందుకు అదే విధంగా చర్యలు తీసుకోవడం లేదని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షుడు వి. సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మెడికల్ బోర్డుపై చేసిన వ్యాఖ్యలను ఏఐటీయూసీ యూనియన్ తరపున తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో జరుగుతున్న అవినీతి టెండర్లలో ఉన్న అక్రమాలపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం, వాటిని పక్కనపెట్టి బాధ్యులపై ఎలాంటి విజిలెన్స్ లేదా ఏసీబీ కేసులు నమోదు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.ఒప్రస్తుతం ప్రభుత్వం కష్టపడి పని చేసే బొగ్గు కార్మికుల పట్ల పక్షపాత ధోరణి అవలంబిస్తోందని వారు విమర్శించారు. కార్మికులు అనారోగ్య కారణాలతో ఏర్పాటు చేసే మెడికల్ బోర్డుపై గతంలో అవినీతి జరిగిందనే కారణంతో ప్రస్తుతం విజిలెన్స్, ఏసీబీ కేసుల పేరుతో మెడికల్ బోర్డును నిలిపివేయడం అన్యాయమన్నారు. గతంలో అవినీతి జరిగి ఉంటే అందుకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కానీ కష్టపడి బొగ్గు తవ్వి దేశానికి వెలుగునిచ్చే కార్మికులపై ఈ విధంగా మెడికల్ బోర్డును నిలిపివేయడం సరికాదని అన్నారు.నిన్న అసెంబ్లీలో మెడికల్ బోర్డు విషయంపై చేసిన వ్యాఖ్యలను గుర్తింపు కార్మిక సంఘంగా తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూల దృక్పథంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు.ఒకార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే మెడికల్ బోర్డును పునరుద్ధరించాలని ప్రభుత్వం, యాజమాన్యాన్ని వారు డిమాండ్ చేశారు.



## పేదల ఆరోగ్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరా : నారాయణ

ఆసిఫాబాద్ టౌన్ మార్చి 25ప్రజా జ్యోతి : అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని వాంకిడి మండలంలో పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ చేతుల మీదుగా లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మండో కార్ శివరాంకు రూ.31,500 చెక్కును వాంకిడి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింఛనుదారుల నూతన చట్టం 2025ను ఉపసంహరించాలి



మంచిర్యాల, 25, మార్చి (ప్రజా జ్యోతి): పింఛనుదారుల నూతన చట్టం2025ను వెంటనే ఉపసంహరించుకోవాలని మంచిర్యాల జిల్లా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం (టీ.ఎస్.జి.ఆర్.ఇ.ఏ) నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సంఘం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా పింఛనుదారులు నల్ల బ్యాడ్జీలు ధరించి నినాదాలు చేస్తూ తమ ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఒకే విధమైన పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, పింఛను దారులను విభజించే ఉద్దేశంతో తీసుకువస్తున్న నూతన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు.సంఘం జిల్లా అధ్యక్షుడు దూస కృష్ణ, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి జగన్ లు మాట్లాడుతూ, "పెన్షన్ వాలిడేషన్ చట్టం2025" రాజ్యాంగానికి విరుద్ధమన్నారు. ఈ చట్టం అమలులోకి వస్తే పింఛనుదారులకు ఆర్థిక, మానసికంగా తీవ్ర నష్టం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని పింఛనుదారులను ఒక కుటుంబంలా చూడాల్సిన అవసరం ఉందని, వారిని రెండు వర్గాలుగా విభజించే చర్యలు హేయమని అన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణ పరిస్థితుల్లో ఇలాంటి నిర్ణయాలు సరైనవి కావని, స్వర్గీయ డి.ఎస్. నకారే సాధించిన పాత పెన్షన్ విధానం పింఛనుదారుల జీవన ప్రమాణానికి హక్కుగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ వాలిడేషన్ చట్టం దేశంలోని రాష్ట్ర, కేంద్ర పింఛనుదారుల అస్తిత్వానికి ముప్పుగా మారుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా సుమారు 92 లక్షల రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులు, లక్షలాది కేంద్ర పింఛను దారులు ఈ చట్టం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మార్చి 25, 2026న బిల్లు ప్రవేశపెట్టిన రోజును "బ్లాక్ డే"గా పాటిస్తు దేశవ్యాప్తంగా నిరసనలు తెలుపుతు న్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఈ సమస్యను పరిగణలోకి తీసుకుని వెంటనే చట్టాన్ని ఉపసంహరించు కోవాలని విజ్ఞప్తి చేశారు.

## హజ్ యాత్రికులకు సమగ్ర వైద్య పరీక్షలు

**మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక శిబిరం**



మంచిర్యాల, 25,మార్చి ( ప్రజా జ్యోతి ): హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల కోసం మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సమగ్ర వైద్య పరీక్షలను బుధవారం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్. అనిత, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వేదవ్యాస్, ఆర్ఎంఓ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో మొత్తం 17 మంది యాత్రికులకు వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారిని డాక్టర్ ఎస్. అనిత మాట్లాడుతూ, జిల్లా హజ్ సొసైటీ అభ్యర్థన మేరకు యాత్రికులకు ఎక్స్రే, రక్త పరీక్షలు, ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలు పూర్తిగా నిర్వహించా మని తెలిపారు. పరీక్షల అనంతరం సంబంధిత వివరాలను ఆన్లైన్ పోర్టల్లో నమోదు చేసినట్లు చెప్పారు. అదనంగా, హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించడంతో పాటు, యాత్ర సమయంలో వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముస్తాఫా, డాక్టర్ తాజీయా, డిపిఓ ప్రశాంతి, ల్యాబ్ టెక్నీషియన్లు, ఎక్స్రే టెక్నీషియన్లు, సిబ్బంది, జిల్లా కోఆర్డినేటర్, జిల్లా అసోసియేట్ శ్రీ ముజాయిద్ పాల్గొన్నారు. అలాగే జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, లింగారెడ్డి, జిల్లా వ్యాక్సినేషన్ మేనేజర్ అఖిల్ పాషా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లకు అందించే ఉచిత ఇసుకను ఇతర పనులకు ఉపయోగిస్తే కఠిన చర్యలు

కొమురం భీం జిల్లా ప్రతినిధి మార్చి 25 ప్రజా జ్యోతి : కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అందిస్తున్న ఉచిత ఇసుకను ఇతర పనులకు తరలించే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హరిత అన్నారు కెరమెరి మండలంలోని అనార్ పల్లి ఎక్స్ రోడ్డు వద్ద భారీ సంఖ్యలో ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను, ఆపి రశీదులను పరిశీలించి ఎక్కడి నుండి ఇసుకను తరలిస్తున్నారని, ట్రాక్టర్ డ్రైవర్లను అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావు, జైనూర్ కెరమెరి తహసిల్దారుకు, ఛరవాణి ద్వారా సమాచారం అందించి వెంటనే రసీదులను పరిశీలించాలన్నారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**ఆ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల, 25, మార్చి (ప్రజా జ్యోతి): జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. బుధవారం ఆయన మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. అందులో భాగంగా జిల్లాలోని మహిళా సమాఖ్యల కోసం నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 25 మార్చి (ప్రజా జ్యోతి):** జిల్లాలో షెడ్యూల్డ్ కులములు (ఎస్.సి.), షెడ్యూల్డ్ తెగలు (ఎస్.టి.) అభివృద్ధికి సమగ్ర చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. దండేపల్లిలో పి.వి.టి.జి., తాండూర్‌లో ఎస్.టి. వసతి గృహాల నిర్మాణం చేపడుతున్నామని, ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజక వర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా విద్యా అవకాశాలను విస్తరిస్తున్నామని చెప్పారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవాలని, జిల్లాలో అక్రమ క్రయ విక్రయాలను అరికట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరు, నాణ్యమైన విద్య బోధనపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. డి.సి.పి. ఎ.భాస్కర్ మాట్లాడుతూ, ఎస్.సి., ఎస్.టి.లకు రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమన్నారు. గ్రామపంచాయతీలలో పౌర హక్కుల దినోత్సవాలు నిర్వహించడం ద్వారా అవగాహన పెరుగుతుందని తెలిపారు. 2025లో జిల్లాలో 117 అట్రాసిటీ కేసులు నమోదు కాగా, కేసుల విచారణలో సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దమ్మ నారాయణ, చిలుక రాజనర్సు, బెక్కం రాజారావు, దుర్గం ఎల్లయ్య, పెద్ది రాజన్నతో పాటు జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# మన ఇసుక వాహనం యాప్ ద్వారానే ఇసుక అనుమతులు ఇవ్వాలి

భూ భారతి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

కలెక్టర్ అభిలాష అభినవ్

పలు రెవెన్యూ అంశాలపై కలెక్టర్ సమీక్ష



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చి 24 ,( ప్రజాజ్యోతి):** మన ఇసుక యాప్ ద్వారానే ఇసుక అమ్మకాల అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం రాత్రి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, మన ఇసుక వాహనం యాప్, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, పౌర సేవల గుర్తింపు పత్రాల జారీ, తదితర రెవెన్యూ సంబంధిత అంశాలపై కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇక ముందు జిల్లాలో మన ఇసుక వాహనం యాప్ ద్వారానే ఇసుక అమ్మక అనుమతులు ఇవ్వాలన్నారు. యాప్ వివరాలపై తహశీల్దార్లకు అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారులంతా ఈ యాప్ పై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఆన్ లైన్ విధానంలో మాత్రమే ఇసుక అమ్మక కూపన్ లు ఇవ్వాలన్నారు. ఈ విధానం వల్ల ఇసుక విక్రయాల్లో పారదర్శకత పెరుగుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న భూభారతి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని తెలిపారు. మండలల వారిగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలు సమీక్షించారు. అన్ని రకాల పౌర సేవల గుర్తింపు పత్రాల జారీ ప్రక్రియలో అధికారులు ఆలస్యం చేయకూడదని చెప్పారు. వెంట వెంటనే సర్టిఫికెట్ లు జారీ చేయాలని వివరించారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియకు సంబంధించి, ఓటర్ ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మండలాలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఏడి మైన్స్ హరి ప్రసాద్, భూగర్భ జలాల శాఖ సంచాలకులు శ్రీనివాస బాబు, తహసిల్దార్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాటం




**కెరమెరి, 24 మార్చి ప్రజా జ్యోతి :** భగత్ సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్ 95వ వర్ధంతి సభ ఈరోజు పిడిఎస్ యు మండల కమిటీ ఆధ్వర్యంలో కెరమెరి మండల కేంద్రంలో నిర్వహించబడింది. పిడిఎస్ యు మండల అధ్యక్షులు జాదవ్ దీపక్ నాయక్ మాట్లాడుతూ, "భగత్ సింగ్‌ల స్ఫూర్తితో అమెరికా సామ్రాజ్యానికి, యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి. నిజమైన స్వతంత్రం అంటే ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ కలిగే పరిస్థితే" అని పేర్కొన్నారు. అయనరు, అమెరికా ఇరాన్‌పై చేసే యుద్ధాలు, ఇతర దేశాలపై దాడులు, దేశంలో పెట్రోల్-డీజిల్ ధరల పెరుగుదలకు కారణమని, యువత భగత్ సింగ్ స్ఫూర్తితో దేశభవిష్యత్తు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిడిఎస్ యు మండల ప్రధాన కార్యదర్శి నాంపల్లి రాందాస్, మండల నాయకులు రాథోడ్ సచిన్, రాథోడ్ మహేష్, సొంకాంబ్లె ధన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# క్యాతనపల్లిలో వెంటనే ఎన్నికలు జరపాలి: కోవ లక్ష్మీ

**రామకృష్ణాపూర్,మార్చి 25 (ప్రజా జ్యోతి)::** మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ డిమాండ్ చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఇప్పటికే రెండు సార్లు ఎన్నికలు వాయిదా పడిన విషయాన్ని గుర్తుచేస్తూ, కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించాలని ఆమె కోరారు. ఫిబ్రవరి 17న నమోదైన కేసులో బెయిల్ షరతుల మేరకు బుధవారం ఆర్కేపీ పోలీస్ స్టేషన్‌లో ఆమె సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్, కొంగల తిరుపతి రెడ్డి, మద్ది శంకర్, ఆర్నె సమ్మయ్య, యూత్ నాయకులు రామిడి లక్ష్మీకాంత్, కుర్మ దినేష్, సీపెల్లి సాగర్, బెల్లం అరుణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపిపిఎంపి సంఘం అధ్యక్షుడిగా గోనె గోవర్ధన్ ఎన్నిక.



**మందమర్రి, మర్చి 25(ప్రజాజ్యోతి):** ఆర్ఎంపిపిఎంపి అనుభవ వైద్యుల సంఘం అధ్యక్షుడిగా గోనె గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా అద్దూరి సాంబమూర్తిని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మందమర్రి దొరల బంగ్లా ప్రాంతంలోని సంఘం భవనంలో రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించి, అనంతరం ధ్రువపత్రాలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా గోనె గోవర్ధన్ మాట్లాడుతూ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కట్ల శ్రీనివాస్, చింతల పోశం, మంద తిరుమలరెడ్డి, గాజుల శంకర్, ఏ లక్ష్మణ్, గోనె సత్యం శ్రీనివాస్, రాజు దాము, గోనే శ్రీనివాస్, విజయ్ శర్మ, మతిన్ ఖాన్, కాన్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# చిలాటిగూడలో ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ పనులకు శ్రీకారం

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 25 ప్రజా జ్యోతి :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలం చిలాటిగూడ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో భాగంగా స్లాబ్ పనులను సర్పంచ్ ఏ కోన్ కార్ వినోద్ కొబ్బరికాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వినోద్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు స్వంత ఇల్లు కల నెరవేరుతోందని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొని సర్పంచ్‌కు మద్దతు తెలిపారు.

# మాజీ మావోయిస్టు కుటుంబాలకు ప్రభుత్వ అండ: కలెక్టర్ హరిత



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 25 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత మాజీ మావోయిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. బుధవారం సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో ఎస్పీ నితికా పంత్, ఐటీడీఏ పీఓ యువరాజ్ మార్మత్‌తో కలిసి ఆమె ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా సందీప్‌నగర్‌కు చెందిన బోయిని నగేష్ కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు సాగు భూమికి పట్టా కల్పించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే ఆయన భార్యను మహిళా సంఘంలో చేర్చి రుణ సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. చదువు మానేసిన నగేష్ కుమార్తెకు పై చదువులు కొనసాగించేందుకు అవసరమైన సహాయం అందిస్తామని కలెక్టర్ హరిత పేర్కొన్నారు. మాజీ మావోయిస్టుల కుటుంబాలు సాధారణ జీవనంలో స్థిరపడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు.

# 10 లక్షల విలువ గల ఫోన్లు జిల్లా ఎస్పీ చేతుల ద్వారా తిరిగి అందజేత



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 25 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా, 25 మార్చ్ 2026: జిల్లా పోలీస్ వ్యవస్థ మొబైల్ ఫోన్ల రికవరిలో అద్భుత ఫలితాలను సాధించింది. గత కొన్ని రోజులుగా పోలీసులు సుమారు 10 లక్షల రూపాయల విలువ గల 108 మొబైల్ ఫోన్లను గుర్తించి, వాటిని యజమానులకు తిరిగి అందించారు. జిల్లా ఎస్పీ నితిక పంత్ మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ లేని ఒక చిన్న లావాదేవీ కూడా సాధించడం కష్టమని, నేరగాళ్లు ఫోన్లను దొంగిలించి, వ్యక్తిగత సమాచారాన్ని ఉపయోగించి డబ్బులను కాజేస్తున్నారని తెలిపారు. ఫోన్ పోగొట్టుకున్న వారు కేవలం ఫోన్ మాత్రమే కాదు, బ్యాంక్ అకౌంట్స్, పాస్‌వర్డ్‌లు వంటి విలువైన సమాచారాన్ని కూడా కోల్పోతున్నారు అని హెచ్చరించారు. ఎస్పీ గారె జజు×= (జవత్‌త్శుశ్రీ జునబఉజూఎవత్ ×సవత్‌త్‌ఎ =వస్త్రఉర్వతీక్టర్ రవీందర్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఆసిఫాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్, వాంకిడి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మరియు ఐటీకోర్ సిబ్బంది పాల్గొన్నారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సాంకేతికతను ఉపయోగించి రికవరీ చేసి యజమానులకు అందించినందుకు బాధితులు జిల్లా ఎస్పీ మరియు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# సర్వేంద్రియానాం నయనం ప్ర ధానం



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 25, (ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాలను అరికట్టేం దుకు రాష్ట్ర డిజిపి డి శివధర్ రెడ్డి చే ప్రారంభించబడిన “అరైవ్ అలైవ్ 2.0“ కార్యక్ర మం సందర్భంగా బుధవారం మధ్యాహ్నం ఆదిలాబాద్ జి ల్లా కేంద్రం లో జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎస్టియు భవన్ లో పట్టణం లోని ఆటో డ్రైవర్లకు టాక్సీ డ్రైవర్లకు ఉచితంగా వైద్య ప రీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ డి ఎస్పి మాట్లాడుతూ డిఫెన్సివ్ డ్రైవింగ్ తో రోడ్డు ప్రమాదాల ను నివారించవచ్చని, ప్రతి ఒ క్కరూ వాహన నియమ నిబం ధనలు పాటిస్తూ ప్రమాదాల లో ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చ ని తెలిపారు. ప్రతి ఒక్క ఆటో యజమాని “అభయ మై టా క్సీ ఇస్ సేఫ్“ అనే కార్యక్రమం లో పాలు పంచుకోవాలని, దీ ని ద్వారా లక్ష రూపాయల ప్ర మాద బీమా కల్పిస్తుందని తె లిపారు. డ్రైవర్లకు ఎలాంటి అనుమానాస్పద సమాచారం ఉన్న వెంటనే డయల్ 100 చేసి ద్వారా పోలీసులకు స మాచారం చేర వేయాలని తె లిపారు. ఈ ఉచిత కంటి పరీ క్షలలో ఆదిలాబాద్ పట్టణా నికి చెందిన 100 మంది ఆ టో, టాక్సీ డ్రైవర్లు పాల్గొన్న ట్లు తెలిపారు. వీరందరికీ ఆ దిలాబాద్ లోని వైద్యులచే వైద్య పరీక్షలను నిర్వహించి నట్లు తెలిపారు. ఆటో డ్రైవ ర్లు తప్పకుండా యూనిఫామ్ ధరించాలని తెలిపారు. అదే విధంగా ఆటో డ్రైవర్ సీటు పై డ్రైవర్ మాత్రమే ఉండేలా చూసుకోవాలని, డ్రైవర్ సీట్ పక్కన ఎవర్ని ఉంచరాదని తెలిపారు. డ్రైవర్లు ఎట్టి పరి స్థితుల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని తెలియజేశారు. అదేవిధంగా పరిమితికి మించి ప్రయాణికులతో వాహనాలను నడపవద్దని తెలిపారు. ఆటో లు, వాహనాల ద్వారా నేరా లు జరగకుండా జాగ్రత్తలు పా టించాలని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో సీఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు,కర్రె స్వా మి, ప్రణయ్, అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటే శ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రూ. 176.20 కోట్ల తో గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఉ ట్నూర్ డివిజన్ 2026-27 వా ర్షిక ప్రణాళిక ప్రతిపాదనలు

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 25, (ప్రజా జ్యోతి):** గిరిజన సహకార సంస్థ (జీసీ సీ) ఉట్నూర్ డివిజన్ పరిధి లో 2026-27 ఆర్థిక సంవత్స రానికి గాను రూ. 176.20 కో ట్లతో వార్షిక ప్రణాళిక ప్రతి పా దనలు ఖరారు చేసినట్లు జీసీ సీ ఉట్నూర్ డివిజనల్ మేనేజ ర్ గుడిమళ్ల సందీప్ కుమార్ తెలిపారు. ఆమోదం కోసం జీ సీసీ మేనేజింగ్ డైరెక్టర్ కి ప్రతి పాదనలు పంప నున్నట్లు తెలి పారు. ఉట్నూర్ డివిజన్ కా ర్యాలయంలో డివిజన్ లో ని మేనేజర్లు, అ కౌంటెంట్లు సి బ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రధానంగా ఈ ఆర్థిక సంవత్సరం లో చిన్న త రహా అటవీ ఫలసాయం (అ టవీ ఉత్పత్తుల సేకరణ), వ్య వసాయ ఉత్పత్తుల సేకరణ (ధాన్యం, మొక్కజొన్న, సో యా మొదలైనవి) కు ప్రాధా న్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. నూతన డీఆర్ డిపోల నిర్మా ణం, మరమ్మతులు, బియ్యం తో పాటు ఇతర నిత్యావసర వస్తువులు సైతం అందుబాటు లో ఉంచుతాం అని తెలిపా రు.ఈ కార్యక్రమం లో సీనియ ర్ మేనేజర్లు సంతోష్ కుమార్, తారాచంద్, శ్రీనివాస్, రమేష్, మనోహర్, లక్ష్మణ్, సిబ్బంది లింబారావు, సత్యనారాయ ణ, సంతోష్, సునీల్ తదితరు లు పాల్గొన్నారు.

# గ్యాస్ కొరత తో ఇబ్బందులు పడుతున్న ప్రజలు సమస్యను దృష్టి



**నియోజకవర్గ ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండలంలో అనివార్య కారణాల వల్ల గ్యాస్ కొరత తీవ్రంగా ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్ అఖిల్ తెలిపారు. గ్యాస్ సిలిండర్లు అందుబాటులో లేకపోవడంతో గృహిణులు వంటకు తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారని అన్నారు ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అఖిల్ మాట్లాడుతూ..గ్యాస్ కొరత సమస్యను దృష్టిలో ఉంచుకొని అటవీ శాఖ అధికారులు ప్రజలకు తాత్కాలికంగా పొయ్యి కట్టెల కోసం అనుమతి ఇవ్వాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో కట్టెలే ప్రత్యామ్నాయంగా ఉపయోగపడతాయని తెలిపారు.ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకొని సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని అబ్దుల్ అఖిల్ విజ్ఞప్తి చేశారు. అలాగే గ్యాస్ సరఫరా సాధారణ స్థితికి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ప్రస్తుతం గ్యాస్ కొరత కారణంగా సిర్పూర్ (టి)మండలంలోని అనేక గ్రామాల్లో ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల కోసం వెతుకుతున్న పరిస్థితి నెలకొంది. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ సిర్పూర్(టి) మండల అధ్యక్షులు అబ్దుల్ అఖిల్ అన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాటం




**కెరమెరి, 25మార్చి ప్రజా జ్యోతి :** భగత్ సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్ 95వ వర్ధంతి సభ ఈరోజు పిడిఎస్ యు మండల కమిటీ ఆధ్వర్యంలో కెరమెరి మండల కేంద్రంలో నిర్వహించబడింది. పిడిఎస్ యు మండల అధ్యక్షులు జాదవ్ దీపక్ నాయక్ మాట్లాడుతూ, “భగత్ సింగ్‌ల స్ఫూర్తితో అమెరికా సామ్రాజ్యానికి, యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి. నిజమైన స్వతంత్రం అంటే ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ కలిగే పరిస్థితే“ అని పేర్కొన్నారు. అయనరు, అమెరికా ఇరాన్‌పై చేసే యుద్ధాలు, ఇతర దేశాలపై దాడులు, దేశంలో పెట్రోల్-డీజిల్ ధరల పెరుగుదలకు కారణమని, యువత భగత్ సింగ్ స్ఫూర్తితో దేశభవిష్యత్తు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిడిఎస్ యు మండల ప్రధాన కార్యదర్శి నాంపల్లి రాందాస్, మండల నాయకులు రాథోడ్ సచిన్, రాథోడ్ మహేష్, సొంకాంబ్లె ధన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జనకపూర్‌లో శ్రీ రామ మందిర్ సందర్శన

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 25 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని జానక్కపూర్ స్థానిక రాజకీయ నాయకులు, కమిటీ సభ్యులతో కలిసి డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ జనకపూర్‌లోని ప్రసిద్ధ శ్రీ రామ మందిర్ను సన్మానంగా సందర్శించారు. ఈ సందర్శనలో 14వ వార్డు కౌన్సిలర్ కొండు భారతి, 1వ వార్డు కౌన్సిలర్ జాడి వినోద్ కుమార్, అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా 'మహిళా మార్ట్' ప్రారంభం

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 25, (ప్రజా జ్యోతి):** మహిళా సాధికారత దిశగా ఆ దిలాబాద్ జిల్లా మరో ముంద డుగు వేసిందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. బుధవా రం జిల్లా మహిళా సమాఖ్య, సెర్ప్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా నూతనంగా ఏర్పా టు చేసిన అదిలాబాద్ మహి ళా మార్ట్' ప్రారంభోత్సవానికి మునిసిపల్ చైర్ పర్సన్ బం డారి అనూషతో కలిసి ఆయ న ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ జి ల్లాలోని మహిళా సంఘాలు తయారు చేస్తున్న సుమారు 30 రకాలకు పైగా నాణ్యమైన ఉత్పత్తులు ఈ మార్ట్‌లో లభ్య మవుతాయని తెలిపారు. ప ట్టణ నడిబొడ్డున, ప్రధాన రహ దారి పక్కనే ఈ మార్ట్ ను ఏ ర్పాటు చేయడం వల్ల విని యోగదారులకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన వస్తువులు నేరుగా అందుతాయని ఆశా భావం వ్యక్తం చేశారు. ము ఖ్యంగా ఆదివాసీలు తయారు చేసే ప్రకృతి సిద్ధమైన ఉత్ప త్తులకు, అటవీ ఉత్పత్తులకు ఇక్కడ ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. 'మే డ్ ఇన్ అదిలాబాద్ - ఫర్ అది లాబాద్' అనే నినాదంతో ప్రా రంభమైన ఈ మార్ట్, భవిష్య త్తులో హైదరాబాద్‌లోని ఐ



ఎం ఎస్ బజార్ తరహాలో గు ర్తింపు పొందాలని ఆకాంక్షిం చారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, జి ల్లాలో మహిళా సంఘాల ద్వా రా తయారైన ఉత్పత్తులకు స రైన మార్కెటింగ్ సౌకర్యం క ల్పించాలనే ఉద్దేశంతో ఈ వి నూత్న విక్రయ కేంద్రాన్ని అం దుబాటులోకి తెలిపారు. కేవ లం ఉద్యోగాలకే పరిమితం కా కుండా మహిళలు వ్యాపార రంగంలోనూ రాణించడం గ ర్వకారణమని కొనియాడారు. దఈ కార్యక్రమంలో డి ఆర్డీ ఓ రవీందర్, వార్డ్ కౌన్సిలర్ కలా ల శ్రీనివాస్, మహిళా సమైఖ్య సభ్యులు లక్ష్మి, బృందన, మం జుల, స్వయం సహాయక సం ఘాల సభ్యులు, ఇతర అధి కారులు, తదితరులు పాల్గొ న్నారు.

# గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 25, (ప్రజా జ్యోతి):** పట్టణంలో అసాంఘిక కార్య కలాపాలు జరగకుండా పటి ష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. బుధవా రం ఉదయం ఆదిలాబాద్ టు టౌన్ పెట్టన పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా పరిశీలించిన జి ల్లా ఎస్పీ, సిబ్బందికి పలు సూ చనలు చేశారు. జిల్లాలో, పట్ట ణంలో గంజాయి లేకుండా ప్ర తి ఒక్క సిబ్బంది కృషి చేయా లని తెలిపారు. ముఖ్యంగా ప్ర తి వార్డు లో ప్రజలు స్వచ్ఛం దంగా సిసిటీవీ కెమెరాలు ఏ ర్పాటు చేసుకునే విధంగా సీసీ టీవీ కెమెరాల ప్రాధాన్యతను తెలియజేయాలన్నారు. నేరా లు జరగ కుండా జరిగిన నేరా లను త్వరితగతిన ఛేదించడా నికి సీసీటీవీ కెమెరాలు ఉప యోగపడతాయన్నారు. ఆర్థిక నేరాలు దొంగతనాలు జరగ కుండా పటిష్టమైన గస్తీ నిర్వ హించాలని తెలిపారు. ము ఖ్యంగా టూ టౌన్ పోలీస్ స్టే షన్ లో నమోదైన కేసుల ప రిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించా రు. ప్రతి కేసును లో శిక్షలు పడే విధంగా దర్యాప్తు కొన సాగించాలని తెలిపారు. త ప్పు చేసిన ప్రతి ఒక్క నేరస్తు నికి శిక్ష కచ్చితంగా పడే



విధం గా పరిశోధన జరగాలని సూ చించారు. పట్టణంలో రోడ్డు ప్రమాదాలపై, ప్రజలకు హెల్మె ట్ యొక్క ఆవశ్యకతపై అవ గాహన కల్పించాలని తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఆదిలా బాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరా జు, ఎస్సైలు పీర్ సింగ్, అఖి ల్, విష్ణు ప్రకాష్, డి సి ఆర్ బి ఎస్ ఐ దివ్యభారతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో సిసి టీవీ కెమె రాల ఏర్పాటుకు కృషి చేయా లి

**ఇచ్చోడ, మార్చి 25, (ప్రజా జ్యోతి):** ఇచ్చోడ మండల వ్యాప్తంగా ప్రతి ఒక్క గ్రామంలో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలను ప్రోత్సహి స్తూ సీసీటీవీ కెమెరాల ఆవశ్య కతపై అవగాహన కల్పించాల ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ తెలియజేశారు. బుధవారం ఆకస్మికంగా ఇచ్చోడ పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి ప లు సూచనలు చేశారు. జిల్లా ను గంజాయి రహిత జిల్లాగా నిర్మించడానికి ప్రతి ఒక్కరు కృ షి చేయాలని, ప్రతి గ్రామంలో గంజాయి వల్ల జరిగే అనర్థాల పై అవగాహన కల్పిస్తూ యు వతను చైతన్యపరచాలని తె లిపారు. గ్రామాలను సందర్శి స్తూ ప్రజలతో మంచి సత్సం బంధాలను ఏర్పరచుకోవాలని తెలిపారు. గ్రామాలలో ప్రజలు స్వచ్ఛందంగా సిసిటీవీ కెమెరా లు ఏర్పాటు చేసుకునే విధం గా, సీసీటీవీ కెమెరాల ప్రాధా న్యతను తెలియజేయాలన్నా రు. నేరాలు జరగకుండా, జరిగిన నేరాలను త్వరితగతి న ఛేదించడానికి సీసీటీవీ కెమె రాలు ఉపయోగ పడతా య న్నారు. మండలంలో ఆర్థిక నేరాలు, దొంగతనాలు జరగ కుండా పటిష్టమైన గస్తీ నిర్వ హించాలని తెలిపారు. ఇచ్చో డ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల పురోగతిని క్షుణ్ణంగా ప రిశీలించారు. ప్రతి కేసులో శిక్ష లు పడే విధంగా దర్యాప్తు కొ నసాగించాలని తెలిపారు. త ప్పు చేసిన ప్రతి ఒక్క నేరస్తుని కి శిక్ష కచ్చితంగా పడేవిధంగా పరిశోధన జరగాలని సూచిం చారు. పట్టణంలో రోడ్డు ప్రమా దాలపై, ప్రజలకు హెల్మెట్ యొక్క ఆవశ్యకతపై అవగా హన కల్పించాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా రోడ్డు ప్రమాదా ల నివారణకు వారం రోజుల పాటుగా "అరైవ్ అలైవ్ 2.0" లో భాగంగా పలు ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహిస్తున్న ట్లు, ప్రజలు పెద్ద ఎత్తున పా ల్గొని రోడ్డు ప్రమాదాల నివార ణకు జిల్లా పోలీసులకు తమ పూర్తి సహాయ సహకారాలను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎ ఎ స్పీ రుత్విక్ సాయి కొట్టే, ఇ చ్చోడ సీఐ బండారి రాజు, ఎ స్సై నారాయణ, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.



# వివేకానంద విద్యార్థులు ప్రతిభ

**బోథ్, మార్చి 25 (ప్రజా జ్యోతి):** ఐదవ తరగతి ప్రవేశాల కొరకు మంగళవారం వెలువడినటువంటి తెలంగాణ గురుకుల పాఠశాలల ఫలితాలలో సోనాల మండల కేంద్రానికి చెందిన వివేకానంద పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వివరాల ప్రకారం 20 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 15 మంది విద్యార్థులకు గురుకుల పాఠశాలకు ఎంపికైనట్లుగా ప్రిన్సిపాల్ కృష్ణ చైతన్య తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లుగా పేర్కొన్నారు.

# దత్తన్న కానుక ఆర్థిక సహా యం పంపిణీ



**సిరికొండ, మార్చి 25, (ప్రజా జ్యోతి):** సిరికొండ గ్రామానికి చెందిన ఎర్రగొల్ల మల్లేష్ చిన్న కూతు రు వివాహం గుడిహత్నూర్ మండలం సాలెవాడ గ్రామం లో బుధవారం జరిగింది. ఆ వివాహ వేడుకలలో సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి పా ల్గొ ని నవ దంపతులిద్దరిని ఆశీ ర్వదించి దత్తన్న కానుక రూ రూ 5000 వేలు పెళ్లి మండ పంలో పెళ్లి కూతురుకు అంద జేశారు. సిరికొండలో ఆడపిల్ల పెళ్లికి దత్తన్న కానుక కొన సా గించడం జరుగుతుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో సిరి కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఇమామ్, కాం గ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ ఎస్ కె ఇమామ్, సిరికొండ ఉప స ర్పంచ్ తోకల రాజు, వార్డ్ మెం బర్లు సందీప్, రామారావు, గే డం దత్తు, ఆవుల రవి, ఎలు పుల వెంకటేష్, సూర్యవంశి ర వి, దేవిసేట్, పాల్గొని దంపతు లను ఆశీర్వదించారు.

# తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు

**సిరికొండ మార్చ్ 25( ప్రజా జ్యోతి) :** సిరికొండ మండల కేంద్రంలో కేంద్రంలో ఉర్దూ స్కూల్ పై ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన గ్రామస్తులు గత వారం రోజుల క్రితం స్కూల్ పై ఉన్న విద్యుత్ షాక్ తగిలి పరిశుద్ధ కార్మికుడు గాయపడ్డాడు రిమ్స్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించారు ఇటువంటి ఘటనలు మళ్లీమళ్లీ జరగకుండా స్కూల్ ఆవరణలో ఉన్న స్తంభాన్ని మరియు ఓవ హెడ్ విద్యుత్ తీగలను వెంటనే తొలగించాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో ఉర్దూ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ సోహెల్ అల్లి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ రంజాన్ షాహిద్ హజార్ ఫిరోజ్ గ్రామస్తులు పాల్గొన్నారు